రాగం :  తాళం :  గానం :
రచన : సుధామ  సంగీతం : కె. రామాచారి

# 93. పశుపక్ష్యాదుల

ప ॥ పశుపక్ష్యాదుల ప్రేమిద్దాం – జంతు సంతతిని రక్షిద్దాం
ప్రకృతిలో సమతుల్యం నిలుపగ
అందరు కలిసి కృషి చేద్దాం ॥ పశుపక్ష్యాదుల ॥

చ ॥ 1 పిల్లి, కుక్కా పెంపుడువయితే
ఆవూ, గేదే పాలు పెరుగులకు
బాతు కోడీ మేకా గొఱ్ఱె
ఎద్దూ ఎనుమూ గాడిద గుర్రం
మనిషి మనుగడకు అన్నీ తోడే
విశ్వాసం చూపునుకొన్ని – బరువులు లాగును మరికొన్ని
పాడి పంటలు ఇచ్చును కొన్ని – కూరిమి కలవే జంతువులన్నీ ॥ పశుపక్ష్యాదుల ॥

చ ॥ 2 తమజోలికి రాకుంటే సరిలే – జంతువులేవీ హాని చేయవు
మనకోసం తమ శ్రమ శక్తులను – త్యాగం చేసి ఉపకరించును
మనిషి మనుగడకు అన్నీ తోడే
విశ్వాసం చూపునుకొన్ని – బరువులు లాగును మరికొన్ని
పాడి పంటలు ఇచ్చును కొన్ని – కూరిమిగలవే జంతువులన్నీ ॥ పశుపక్ష్యాదుల ॥